# కబీరుదాసు

## (నాటకం)



డి. విజయభాస్కర్

# కబీరుదాసు

**(నాటకం)**

## ప్రదర్శించిన స్థలాలు

ఈ నాటకాన్ని రసరంజని సమాజంవారు మన రాష్ట్రంలోని హైద్రాబాద్, (8 సార్లు), విజయవాడలలోనే కాకుండా మైసూరు, కోల్‌కతాలో కూడా ప్రదర్శించడం జరిగింది. రసరంజని సంస్థలో నటించిన కళాకారుల వివరాలు

వ్యాఖ్యాత : **చాట్ల శ్రీరాములు** దర్శకత్వం : **దుగ్గిరాల సోమేశ్వరరావు**

సూత్రదారుడు :

| **పాత్రలు** | | **పాత్రధారులు** |
|---|---|---|
| కబీరుదాసు | - | మిక్కిలి ఫ్రాన్సిస్ |
| కబీరు తండ్రి నీరూ | - | బి. నారాయణ/దుగ్గిరాల సోమేశ్వరరావు/ యన్.యస్. రామశాస్త్రి |
| కబీరు తల్లి | - | కె. విజయలక్ష్మి/ఇందిర |
| కబీరు భార్య లోయీ | - | అంజుశ్రీ/రాజేశ్వరి/సురభి ప్రభావతి |
| తులసీరాం | - | జి.బి. రామక్రిష్ణ శాస్త్రి/బి. నారాయణ |
| కరీముల్లా | - | కె. నటరాజ్ |
| కరీముల్లా భార్య | - | శ్రీ లక్ష్మి |
| కరీముల్లా పెద్దకొడుకు | - | సి.హెచ్.వి.వి. సత్యన్నారాయణమూర్తి/ ఎ.వి.వి.టి.రావు/మౌని |
| కరీముల్లా చిన్న కొడుకు | - | ఎమ్.వి. కుటుంబ శర్మ/ధనుష్ |
| కరీముల్లా నౌకరు | - | రాజ్‌కిరణ్/బి.హెచ్. వేణుగోపాలరావు |
| బ్రహ్మణుడు | - | గోపరాజు రమణ/షఫి |
| రామానందులు | - | ఎమ్.కె.ఎస్. శయన/యం. కామేశ్వరరావు |
| జ్ఞానదేవ్ | - | ఎమ్. కామేశ్వర రావు |
| నామదేవ్ | - | సి. నారాయణ స్వామి |
| హిందువు - 1 | - | వై. మల్లికార్జునం/యం.వి. కుటుంబ శర్మ |
| హిందువు - 2 | - | రాజ్‌కిరణ్/మహేష్ |
| హిందువు - 3 | - | వెంపటి రాధాక్రిష్ణ/సి. నారాయణస్వామి |
| ముస్లిం -1 | - | ఎస్. కామేశ్వర శర్మ |
| ముస్లిం - 2 | - | సి.హెచ్. వేణుగోపాల్ |
| ముస్లిం - 3 | - | శ్రీనివాస్/వంశీ |
| రాముడు | - | మైమ్ మధు/శ్రీనివాస్ |

## సాంకేతిక వర్గం

| | | |
|---|---|---|
| సంగీతం | - | టి. రాజబాబు/శ్రీనివాస్ |
| రంగాలంకరణ | - | సురభిరాయలు/నాగుబాబు/రామశంకర శర్మ |
| ఆహార్యము | - | పరమేశ్ |
| తబల | - | రాజు |
| స్టేజి మేనేజింగ్ | - | వెంపటి రాధాకృష్ణ/ సి. నారాయణస్వామి |

# ఐదవ రంగం

(ఓ రచ్చబండమీద కబీర్‌దాస్, అతని చుట్టూ కొంతమంది కూర్చొని ఉన్నారు)

**కమాల్** : బాబా! దుఃఖానికి కారణమేమిటో?

**కబీ** : ఆనందమెక్కడుందో తెలుసుకోకపోవటమే.

**కమాల్** : మరి ఆనందం ఎక్కడుంది?

**కబీ** : దైవమెక్కడుందో ఆనందం అక్కడే వుంటుంది. ఈ ప్రజ్ఞ లేకనే ప్రపంచం ఓ కన్నీటి లోయలాగ, శోకాల జలపాతంలాగా మారిపోతుంది.

**హిందు** : నేను ఎన్నాళ్ళనుండో గుడికి వెళ్తున్నాను. అందులోని దేవుడ్ని ఎంతో భక్తితో ప్రార్థిస్తున్నాను. కానీ నాకు దేవుడు కనిపించటం లేదేమి గురుదేవా?

**కబీ** : రాతిని పూజించినంత మాత్రాన దేవుడు కనిపిస్తే నేనొక కొండనే పూజచేసేవాడిని. దేవతల రూపాల్లో వున్న ఆరాతి బొమ్మల కన్నా మన విసురు రాళ్ళు ఉపయోగకరమైనవి. వాటివల్ల మానవునికింత ఆహారమైనా లభిస్తుంది.

**కబీ** : కస్తూరి కుండలబసే మృగడూంఢే బనమాహి
ఐసే ఘటనే ౘ పీవేహై దునియాౘ జానే నాహి

**లోయీ** : కస్తూరి తన నాభియందున్నదనే ఆలోచన లేక కస్తూరి మృగము అరణ్యమంతా అన్వేషించుచున్నట్లు, భగవంతుడు హృదయము నందున్నాడనే జ్ఞానము నశించి మానవులు బాహ్య ప్రపంచంలో భగవంతుని కొరకు అన్వేషిస్తున్నారు.

**ముస్లిం** : అచ్ఛాబోలా! అచ్ఛాబోలా! అచ్ఛా సునో – బాబా చెప్పింది విని సిగ్గుపడాల. పూజలు చేస్తారట పూజలు. పూజలు బంద్ చేసి నమాజులు చెయ్యండి 'అల్లాహో అక్బర్' అని పిలిచేటప్పుడు మీరు కూడా మాతో మసీదులకు రండి.

**కబీ** : ఎందుకలా పిలుస్తారు? అల్లా ఏమైనా చెవిటివాడా? అంత గట్టిగా పిలిస్తే తప్ప అల్లాకు వినబడదా?

**హిందు** : భలే అడిగారు, అల్లా చెవిటివాడా? చెప్పండి సమాధానం.

**ముస్లిం** : మేమలా పిలిస్తే అల్లా వస్తాడు. మీ దేవుళ్ళురారే. రాతి బొమ్మలు కదా!

## ఆరవ రంగం - బి

(కబీరుదాసు ఇల్లు. అతిథులు అతనివద్ద సెలవు తీసుకుని వెళ్తున్నారు. లోయీ ఓ పక్కగా నిలబడి ఉంది)

**నామ** : కబీర్! నువ్వు ధన్యుడవు. ఇంత చిన్న వయస్సులోనే ఎంత ఆధ్యాత్మిక శక్తిని గ్రహించగలిగావయ్యా.

**కబీ** : అంతా తమవంటి సత్పురుషుల దయ....

**జ్ఞాన** : కడుపు నిండా కమ్మని భోజనం పెట్టావు. మనసునిండా జ్ఞానబోధ చేసావు. నీ ఆతిథ్యానికి ఎంతో సంతోషిస్తున్నాము. ఇక మేము సెలవు తీసుకుంటాం.

**కబీ** : (నమస్కరిస్తూ) తమ వంటి పెద్దలు ఈ పేదవాని గృహాన్ని పావనం చేయడం నిజంగా నా అదృష్టం స్వామీ....

(అతిథులు వెళ్ళిపోయారు. లోయీ మెల్లగా వచ్చి భర్త పాదాలకు నమస్కరించింది)

**లోయీ** : స్వామీ! నాకు శెలవిప్పించండి.

**కబీ** : (ఆశ్చర్యంగా) అదేమిటి లోయీ!.... ఇంత రాత్రివేళ ఎక్కడికెళ్తున్నావ్?

**లోయీ** : ఎక్కడికెళ్ళినా మళ్ళీ తిరిగిరాను. కనుకనే నాకు సెలవు ప్రసాదించమని వేడుకుంటున్నాను.

**కబీ** : నీ మాటలు నాకర్థం కావటంలేదు లోయీ!

**లోయీ** : స్వామీ! నేనిపుడు వాగ్దత్తను.... నాశరీరం పరాధీనం చెయ్యడానికి అంగీకరించినదానిని. ఇంకాసేపట్లో మలినం కాబోతున్న ఈ శరీరంతో ఇకపై మీ సేవ చేయలేను. అందుకే నాకు వెళ్ళటానికి అనుమతి ఇవ్వండి.

**కబీ** : లోయీ! నీ మాటలేంటో నాకు అర్థం కావటం లేదు. ఎంతో విషమ పరిస్థితి వస్తే తప్ప నువ్విలా మాట్లాడవు. అదేమిటో నాకు చెప్పవూ?

**లోయీ** : (నిశ్చలంగా) స్వామీ! మీరు చెప్పినట్టు నేను తులసీరాం దగ్గరకు వెళ్ళి సరుకులిమ్మని అర్థించాను. అతడు నా సౌందర్యాన్ని ఆశించి,

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Kabir+Das**

* * *